# మోహవాంఛ

కె నాగేశ్వరరావు.

చెన్నపురి కాలేజీలో మోహనుడు Inter 2nd Year చదువుచున్నాడు. వయస్సు రమారమి 20 సంవత్సరములు బహుమంచివాడు. పరీక్షలలో మంచిమార్కులు తెచ్చుకొనుంతగా చదువుతాడు. అందరు Teachers కి యితని మీద Favour యున్నది. ఇతడు రామచంద్రపురంమునుండి వచ్చి ఒకచోట Room తీసికొన్నాడు. ఇతనికి కొంచెము కొంచెముగా పెద్దవారితో పరిచయముగలదు. కాని కొంచెము పేద వాడు అయినను అతడు రూపవిలాసములు గల వాడే.

ఆకాలేజిలోనే ప్రేమపుష్పమను అమ్మాయి కూడా చదువుకొనుచున్నది. స్కూలుఫైనల్ ఆమె హైకోర్టుపీడరు కుమార్తె ఆమె సౌందర్యమునకు లోటు పాటు లేమిలేవు.

ఆమెకు ముంగురులు తిరిగిన తలవెండ్రుకలు తామరపద్మములవంటి కన్నులు ముద్దులు గులుకునోరు, చంద్రముఖమువంటి ముఖము, ఆసుకుమారశరీరమును, ఆవయ్యారంపునడకలు, ఆమెను మిఱుమిట్లు గొల్పించువస్త్రములు చూచిన ఎంతవానికైనను మోహామంకురింపకుండా యుండదు. ఆమెకు 16 సంవత్సరములు ఈడు.

ఒకదినమున సాయంత్రము 5 గంటలకు ఆమె తలిదండ్రులతో కారుమీద బీచ్ కి చల్లగాలిని గ్రోలుటకై పోయియుండెను. ఆవేళనే మన మోహనుడు కూడా వెళ్లుట తటస్థించెను. ఆసమయమందు మోహనుడు ఆమెవైపు చూచెను. ఆమె యితనిని చూచెను. వారి వారి నేత్రములతో సంధిని జరుపుకొనిరి. కాని ఏమి ప్రయోజనము. ప్రక్కన ఆమె తలిదండ్రులుండుటవలన తమ ప్రేమ వెల్లడిచేసికొన లేక పోయిరి. చీకటిపడు వేళ వారందరు ఎవరింటికివారు వెళ్ళిపోయిరి.

మన మోహనునకు ఆమెమాటయే మరచి పోయెను. కాని ఆమెకి మటుకు ఆరాత్రి నిదుర పట్టలేదు. మోహనునిరూపమును అతనిని కౌగలించుకొనునట్లుగను, ముద్దుపెట్టుకొనునట్లుగను మొదలైన దృశ్యములు స్వప్నములో గాంచుచు కలవరపడుచుండెడిది. యిట్లు కొన్నిరోజులు జరుగుచుండెను. యిట్టులనో పాపము ఏమిచేయగలదు. తన తలిదండ్రుల అదుపాజ్ఞలలో యుండుటము బట్టి ఏపనికి సాహసించుటకు ఏ ఉపాయము తట్టుట లేదు. అమెకుమటుకు నానాటికి కామోద్రేక మెక్కువగుచుండెను. అతనిని తెప్పవలె కొట్టుకొనుచుండెను. పాపము! అబల! స్త్రీ! స్వతంత్రించుటకు శక్తి లేదు. అమెకు అతనిగది యెక్కడనున్నదో తెలిసినప్పటికి.

మోహనుడు తనరూములో ప్రతిదినము 12 గంటలవరకు చదువుకొనుచుండెడివాడు. ఒకనాటిరాత్రి అమెకు నిదురఅనలే పటలేదు. పూర్వముకంటే యిప్పుడు మోహనునివంటి దృశ్యములు అనేకములు గాన్పించుచుండెను. సరిగా 11 గంటలకు ఆమెకు మరి కామోద్రేకమెక్కువగా ఆమె నిలుపుకొనజాలక ప్రా[illegible]కైనను తెగించి, నెమ్మదిగా తలిదండ్రులను నిదురపో

నిచ్చి తలుపులు తీసికొని పెరటిద్వారము గుండా మోహానుని రూముకి బయలదేరి వచ్చుచుండెను. ఆసమయమందు వెన్నెలు ఎక్కువ ప్రకాశవంతము వెలయుచు నుండెను. పౌరులందరు గాఢనిద్రలోనుండిరి. ఎక్కడచూచినను నిశ్శబ్దముగానుండెను. చల్లనివాయువులు వీయుచుండగా ఆమన్మధరాణి వడిగా వీధులవెంబడి ఒంటరిగా వేగముగా వచ్చుచుండెను. మనమోహానుని రూము సమీపముగనే ఆమెప్రాణములకు అకాలమృత్యువు సంభవించినట్లుగా ఎవడో వెనుక నుండి వచ్చి ఆమెను పట్టుకొని వాడు తనకౌగిట జేర్చి బలాత్కరించుచుండెను. అప్పుడే మన మోహానుడు కూడా కొంచెము విశ్రాంతికై బయటకు వచ్చెను. ఈమె కేకలు వేయుచుండెను సహాయ్యము! సహాయ్యము అని ఆకేకలు విని వేగముగా మోహానుడు ఒకకర్రను పట్టుకొని వచ్చుచు సమీపించెను. వాడు అతనిని చూచి వాడు తనబాకుతీసి విసరబోయే సమయమందు మన Student చిక్కిలి దగ్గరకు సమీపించి వానిచేతనుండి దానిని వదలినట్లుగా తనచేతికర్రితో కొట్టెను వానిచేతిమీద. అంత యితడు వాడిదగ్గరనుండి ఆమెను విడిపించి వానికి నాలుగు బహుమానములు సమర్పించెను. వాడు వాటితో వెనుకకు తిరిగిచూడకుండగనే పరుగున పోయెను.

మోహానుడు ఆమె యలసియుండుటచూచి ఆమెను తన రూముకి తీసికొనివచ్చి పక్కమీద కూర్చొనబెట్టెను.

ప్రేమ—నన్ను ఆపత్తునుండి రక్షించినందులకు తయు మీకు కృతజ్ఞురాలను.

మోహా—ఆ! దానికేమి లెండి. మీపేరు ఏమిటండీ. మిమ్ములను ఒకసారి బీచ్ దగ్గరచూచినట్లు జ్ఞాపకము. ఏమీ! మీరు యింత అర్ధరాత్రిలో ఎక్కడకు పోవుచున్నారు. ఒంటరిగా ఆడువారు యింతసాహసము చేయవచ్చునా?

ప్రేమ—మీప్రియురాలి పేరు కావలయునా? ఆహా! ఎంతభాగ్యము మిమ్ములను చూచినప్పటికే నామనంబు ఎంతయు సంతసము గొల్పుచుండెను గదా! నాపేరు ప్రేమపుష్పము. అపును. మిమ్ములను బీచిదగ్గరనే చూచినాను. అప్పటినుండియు నాకు మీయందే యనురాగము ఎక్కువగానుండెను. ఈవేళ నాకు మరీ ఎక్కువై పోవుటచేతనే యిటుల వచ్చితిని.

మోహా—మీరు ఏమైన చదువుకొంటూన్నారా?

ప్రేమ—ఆ! చదువుకొనుచున్నానండీ!

మో—ఏమి చదువుచున్నారు.

ప్రే—School Final చదువుచున్నాను.

మో—ఎక్కడ ?

ప్రే—కాలేజీలోనే.

మో—అయితే మీరెక్కడను కనబడుట లేదే? స్కూలుకి వస్తున్నారా ?

ప్రే—ఆ! స్కూలుకి రాకేమి? క్రిందటివారమునుండి మాత్రము రావటము లేదు...... మీ పేరు ఏమిటండీ.

మో—ఓహో! మీకు నాసంగతి కావలెనా! Thank you నాపేరు మోహానుడందురు.

ప్రే—Excuse sir for asking so.

మో—ఆ! దానికేమి లెండి!

ప్రేమ...(కామాందే)కమరింగ ఎక్కువగు

571

చుండెను.) మిమ్ములను నామనసార ప్రేమించి యుంటిని. నన్ను మీరు చేర తీసికొని నా మనో వాంఛ తీర్పరా! ఈదేహము మీది. మీరు మీ యిష్టము వచ్చినట్లు చేసినను సంసిద్ధురాలను

మో—ఆ! ఆ! ఏమి కలవరపడుచుంటివా? పుష్పమా.

ప్రే—లేదు! లేదు! నిక్కముగానే చెప్పుచుంటిని.

మో—ఏమి! నావంటి పేదవానిని ప్రేమించుట నీవంటి వారలకు తగునా ?

ప్రే—ప్రాణనాథా! మీరట్లు సంశయింప నక్కరలేదు. ప్రేమకు వివక్షతలేదు. పేదవాండ్రయితే నేమి? గొప్పవారైతే నేమి? కామ మనునది అందరకు ఒకరీతిగానే యుండును కాని పేదవాండ్రిని తక్కువ యుండదు. గొప్పవాండ్రిని ఎక్కువగా యుండదు. ఈకామమనునది పెద్ద గొప్ప మహారాజునుండి బిక్షమెత్తుకొనువానికి సమానముగా నుండును. అయినను నేను మిమ్ములను మనసార ప్రేమించియుంటిని. మీరు పేద వారని శంకలేదు. మీయటువంటివారికి నావంటి దానను చెప్పవలయునా? మీరు సర్వము యెఱింగియేయుండుదురు. కాన మీ ప్రియురాలి కోర్కెను దీర్పగలందులకు ఎంతయు వేడుచున్నాను Love is the second stage of human beings అని చెప్పుచుందురు రే !

మోహనుడు కొంచెము సేపు సంశయించుచును. కాని కొంచెము సేపటికి ధైర్యమువలంబించి తనలో "ఆహా! ఏమి యీమె సాహసము! నేను మానవజన్మ ఎత్తలేదా! ఆడుదానికే యిటుల యుండినప్పుడు మనుష్యునికి యింక నెంతయుండవలయును. చేతిదగ్గరకు వచ్చిన దానిని పోగొట్టనేల ?" అని యనుకొనెను.

Love Paradise! Romance!!

మన్మథునకు మలయమారుతములతో విల్లమ్ములను చేత బట్టుకొని సమరమునకు సంసిద్ధుడై ప్రేమ బాణములను వారిద్దరి హృదయములలో ఒకేసారి నాటునట్లు చేసెను. వారి హృదయములు సముద్రములోని తరంగములవలె కొట్టుకొని పోవుచుండెను మోహనుడు నెమ్మదిగా తలుపులు మూసివైచి, ఆమెదగ్గరకు నెమ్మదిగా జేరెను. ఆబాణములే వారిని లజ్జాహీనులం జేసెను అట్లు వారిద్దరు గాఢముగా ద్రాక్షలతవలె అలుకొని పోయి ఆలింగన మొనర్చుకొనిరి. ఆ కాముకీ కాములట్లు యీ బాహ్యప్రపంచమును మరిచి లీనమైపోయిరి. ముగ్ధులైపోయినారు. అంత వారిద్దరకు ఏమి జరిగినదో చదువరులకే ఎరుక. అప్పటికే సుమారు 2 గంటలైనది. వారు నెమ్మదిగా బద్ధానురాగులై వస్త్రములు ధరించిరి.

మోహనుడు ఆమెను యింటిదగ్గరకు జేర్చెను. కాని ఆమె కప్పుడు కూడా తనివితీరక అతనిని గట్టిగా కౌగలించుకొని ముద్దుపెట్టుకొని యింట్లోనికి పోయెను.

మోహనుడు ఆమెయొక్క మోహవాంఛకు చాలా సంతసిల్లుచు Room లోనికిబోయి పక్కమీద పరుండి తనలో "ఆహా! యీ ప్రపంచరీతి యిట్టిదై యుండును కాబోలును. స్త్రీకైనను పురుషునకైన కామము యిట్లుయుండును. దానిని అతిక్రమించుటకు ఎవరికైనను సులభసాధ్యముకాదు. ఇది లేకపోతేనే కదా! ప్రపంచమనునది లేదు. స్త్రీయనునది ముఖ్యముగా దాని సంబంధమైనదై పుట్టుచున్నది కావునే స్త్రీ లోకమనుచుందురు. కామక్రోధలోభ మద

మాత్సర్యములలో కామమే మొదటిది. వీటిని జయించినవాడే ఋషి యనబడును. ఈమెయింత అర్ధరాత్రిమున నాయందలి యనురాగమున చేతనేకదా తన ప్రాణమునకు ఆశవీడుకొని ఒంటరిగా నావలనకదా తృప్తినొందుటకై వచ్చినది. ఈమె సాహసము ఎంతయు ప్రశంసనీయమైనది." అని నిమరబోయెను.

---

# అనుమానం.

పి. ఎ. నరసింహం.

"ఛా వెధవ్వర్షం టెన్నిస్ చెడగొట్టింది. ఇవ్వాళెంతో Enthusiasm తో వచ్చా రామారావు నోడిం చాలని Nature కూడా వాడికి For గానే వుంది." అని విచారిస్తూ ఇంటిదారి పట్టేడు మనోహరం కమల జ్యోతిషాన్ని లోపల మెచ్చుకుంటూ. కమల "ఇవాళ మీరు టెన్నిస్ సాంతం గా ఆడకుండా వచ్చేస్తారు చూడండి" అంది. నిజంగా అలాగే జరిగింది.

ఇంట్లోకి వెళ్ళేడు.

మనోహర్. Atomosphere కానై తేమనోహరంగా లేదు, రోజూలా పాండవ శిబిరాని కొచ్చిన అర్జుని డిలాగున కంగు రుపడ్డాడు. రోజూ "ఎవరిదీ గెలుపివాళ" అని కిల కిల నవ్వుతూ అడిగేది కమల గుమ్మంలో వుండగానే. ఇవాళ చక్రం తిరిగింది. పడకగది ప్రవేశించేడు. మంచమీద కమలపడుక్కుని ఉంది. నిద్రిలా కనపడ్లేదు. అంతా Presentious గా కనపడింది. నాంది ప్రారంభించేడు.

"Dear కమలం"

"Your Majesfy"

"Your Royal Highness"

ఏన్నో యిలాపిల్చేడు. లాభంలేక పోయింది. దగ్గరగా వెళ్ళి తనచేత్తో మృదు బాహువులను తడిమేడు. సర్పినతొక్కిన తాచులాలేచింది కమల.

"don't touch me".

"దొరలు తెలుగులో సెలవియ్యండి".

"మేం కాదు మీకు దొరలు వేరే వున్నారు. మీకు దొరలూ దొర—

"కానీ"

"కానీ దానికేంవుంది. మగళ్ళని ఎన్నడూ నమ్మకూడదు".

"ఏమగాళ్ళని నమ్మేవు. వాళ్ళు నీకేం హాని చేసేరు. చెప్పు కబడ్దార్ వాళ్ళడొక్క చీరేస్తా"

"ఆ, చీరుకోవాల్సిందే".

"నన్నే, నన్నే".

"మిమ్మల్నే, ఇంకెందుకు లెండి గత జల సేతుబంధనం" అంటూ మూతిముడుచుకుని మనోహరం వేపు వీపు తిప్పుకు కూర్చుంది కమల.

"కొంపతీసి నువ్వు నన్ను divorce చెయ్యకేం" అన్నాడు. ఎడంచెయ్యితో కౌగలించుకొని

573